ప్రజాశక్తి
మంగళవారం 19 నవంబర్ 2024 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

ధర్నా చేస్తున్న 108 ఉద్యోగులు

108 ఉద్యోగుల సమస్యలు
25 లోపు పరిష్కరించాలి

- 26 నుంచి జరిగే సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత
- సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు
- కలెక్టరేట్ వద్ద 108 ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు ఈనెల 25 లోపు పరిష్కరించాలని, లేకపోతే 26 నుండి జరిగే సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిఐటియు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం 108 ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షుడు దర్గా మస్తాన్ వలీ అధ్యక్షత వహించారు. దీక్షలను ప్రారంభించిన కాలం సుబ్బారావు మాట్లాడుతూ 108 నిర్వహణను ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. అరబిందో యాజమాన్యం గత నాలుగు సంవత్సరాల నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల పని దినం ఉండాల్సి ఉంటే ▶ 2లో

ముందుకు సాగని రబీ

- ఖరీఫ్ సాగు కూడా 80 శాతమే..
- పంటల సాగుకు అనుకూలించని వాతావరణం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. తుపానులు కూడా మధ్యమధ్యలో సాగుచేసిన పంటలను నాశనం చేస్తున్నాయి. మరో వైపు ఖరీఫ్, రబీలో పూర్తిస్థాయిలో పంటల సాగు జరగడం లేదు. కారణం వాతావరణం అనుకూలించకపోవడంతో పాటు సకాలంలో వర్షాలు కురవడంలేదు. అధికారులు రికార్డుల్లో లోటు లేకపోయినప్పటికీ పంటల సాగుచేసే సమయానికి పదునుకాకపోవడం, ఒక వేళ విత్తనాలు వేసినా తర్వాత నెలలో వర్షం లేనందున రెండు సీజన్లలోనూ పంటల సాగు ఆశాజనకంగా లేదు.

గత రబీలో పూర్తిగా కరువు వెంటాడింది. పంటలన్నీ దెబ్బతిన్నాయి. ఈ ఏడాది చూస్తే ఖరీఫ్ కూడా పూర్తిస్థాయిలో సాగు లేదు. వేసిన పంటలు కూడా దెబ్బ తిన్నాయి. 4,99,757 ఎకరాలకు గానూ 4,01,299 ఎకరాల్లో సాగు జరిగింది. అంటే 80 శాతం సాగు చేశారు. లక్ష ఎకరాల్లో ఖరీఫ్ పంటలు వేయలేకపోయారు. పంటల వారీగా చూసినా ప్రధానమైన పంటల సాగు కూడా గణనీయంగా తగ్గింది. వరి 67 శాతం సాగైంది. రాగి 38 శాతం, జొన్న 43 శాతం, సజ్జ 91 శాతం సాగయ్యాయి. ఇలా ఆహార ధాన్యాల పంటల సాగు కూడా తగ్గింది. దీని వల్ల ఆహారభద్రతకూ ముప్పు పొంచి ఉంది. మినుము 20 శాతమే సాగయింది. ఫలితంగా మినపప్పు ధరలు భాగా పెరిగాయి. కంది సాగు కూడా సక్రమంగా లేనందున కందిపప్పు కిలో రూ.170కి చేరింది. ఫాడర్‌క్రాప్స్ కూడా బాగా తగ్గినందున పశుగ్రాసం కొరత తీవ్రమవుతోంది. ఖరీఫ్‌లో పంటలు అనుకూలం ఉంటే వాటి ఆదాయాలు రబీకి పెట్టుబడిగా ఉపయోగపడతాయి. ఖరీఫ్‌లో నష్టాలు ఎదురైతే దాని ప్రభావం రబీపైనా పడుతుంది. రైతులను ఆర్థిక కష్టాల్లోకి నెట్టినట్లే.. అప్పుల పాలవుతారు. రబీకి అనివార్యంగా అప్పులు పెరుగుతాయి. బ్యాంకుల్లో అప్పులు ఎక్కువగా కనిపిస్తాయి. ఇక రబీ సాగు చూస్తే ముందుకు పోవడం లేదు. నవంబరు కూడా ముగుస్తుంది. డిసెంబరులో పొగాకు, శనగ తప్ప మిగతా పంటలు పెద్దగా వేయడానికి సమయం చాలదు. ఇప్పుడు రబీ 20 శాతం మాత్రమే సాగయింది. 3,97,880 హెక్టార్లకు గానూ ఇప్పటి వరకూ 79,852 హెక్టార్లలో వివిధ పంటలు వేశారు. గతేడాది ఇదే సమయానికి 58,392 హెక్టార్లలో పంటలు వేశారు. గతేడాది కన్నా సాగు ▶ 2లో

రుధిర ధారలు

- వేర్వేరు రోడ్డుప్రమాదాల్లో నలుగురు మృతి
- దోర్నాలలో బైక్ లారీని ఢీకొని ఇద్దరు..
- త్రిపురాంతకంలో ఆర్టీసీ బస్సు టిప్పర్‌ను ఢీకొట్టడంతో డ్రైవర్‌తో సహా ఇద్దరు దుర్మరణం
- 11 మందికి గాయాలు

రహదారులు రక్తమోడుతున్నాయి. ఆదివారంనాడు ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలులో రోడ్డుప్రమాదంలో ముగ్గురు బాలలు మృత్యువాతపడిన విషయం మరువకముందే.. సోమవారం జిల్లాలోని పెద్దదోర్నాల, త్రిపురాంతకంలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం చెందారు. 11 మంది గాయపడ్డారు.

త్రిపురాంతకంలో బస్సులోని డ్రైవర్ మృతదేహాన్ని బయటకు తీయిస్తున్న ఎస్ఐ శివబసవరాజు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన పెద్దదోర్నాల మండలంలోని కొత్తూరు సమీపంలో గల రెండో టన్నెల్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. నందిగూడెంకు చెందిన గురవయ్య తన భార్య కాన్పు కోసం పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. ఈ క్రమంలో గురవయ్య తన చిన్నమ్మ అయిన ఆశావర్కర్ నాగమ్మ(38)తో పాటు గురువయ్య బిడ్డ పల్లవి(2).. ముగ్గురూ కలిసి మోటార్‌సైకిల్‌పై పెద్దదోర్నాలలోని తన భార్య దగ్గరకు బయలుదేరారు. కొత్తూరు సమీపంలోని వెలిగొండ రెండో టన్నెల్ దగ్గరికి వచ్చేసరికి దోర్నాల వైపు వెళుతున్న లారీని ▶ 2లో

కుమారుడు జననం..కూతురు మరణం..

పెద్దదోర్నాల: నందిగూడెంకు చెందిన గురవయ్య భార్య వీరమ్మకు రెండో కాన్పు శనివారం ఉదయం ఇంటి వద్దే అయ్యింది. మగశిశువు జన్మించాడు. ఆమెకు ఉమ్మనీరు తక్కువ కావడంతో 108 ద్వారా దోర్నాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె వద్దకే గురవయ్య తన కూతురు పల్లవి, చిన్నమ్మ నాగమ్మతో బైక్‌పై వెళుతుండగా రోడ్డుప్రమాదంలో కూతురు పల్లవి, చిన్నమ్మ నాగమ్మ చనిపోయారు. కొడుకు జన్మించిన రోజే కూతురు చనిపోవడం ఆ కుటుంబంతో పాటు నందిగూడెంలో తీరని విషాదాన్ని నింపింది.

● ఆశాల పోరాటం

బాపట్లలో ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు ఒంగోలు, బాపట్ల కలెక్టరేట్ల వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. బాపట్లలో కలెక్టరేట్ కార్యాలయ ప్రవేశ ద్వారం వద్ద రోడ్డుపై ఆశావర్కర్లు బైటాయించి.. ధర్నా చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

అర్జీలకు ఖచ్చితమైన సమాధానాలివ్వాలి

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

108 ఉద్యోగుల సమస్యలు 25 లోపు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

12 గంటలు పని చేయించుకుంటూ ఎలాంటి అదనపు వేతనం (ఓటి) ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకోవడం దుర్మార్గమన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే 26నుండి జరిగే సమ్మెకు సిఐటియు అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తాయన్నారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు దర్గా మస్తాన్‌వలీ, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.భాస్కర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, యూనియన్ నాయకురాలు సిహెచ్ స్వర్ణ మాట్లాడారు. రిలే నిరాహార దీక్షలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బంకా సుబ్బారావు, టి.మహేష్ మద్దతు తెలియజేశారు. అనంతరం 108 ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి నెల్లూరు బస్టాండ్ వరకు అక్కడ నుంచి చర్చి సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. దీక్షలలో దీక్షలకు 108 ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర నాయకురాలు రత్నకుమారి ఒంగోలు డివిజన్ అధ్యక్షులు బి.భాస్కర నాగరాజు, గంగాధర్, మార్కాపురం అధ్యక్షులు చెన్నకేశవులు, కనిగిరి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మస్తాన్ బాషా, గురవయ్య, పొదిలి డివిజన్ అధ్యక్షులు మహబూబ్ బాషా నాయకత్వం వహించారు. అన్ని మండలాల 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలలను సంరక్షించుకోవాలి

సబ్ కలెక్టర్ త్రివినాగ్

ప్రజాశక్తి-మార్కాపురం

బాల బాలికలను సంరక్షించుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. మండలంలోని నాయుడుపల్లిలో జరిగిన బంగారు బాల్యం వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలను చదివించేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కాపురం మున్సిపాలిటీలో 20 సచివాలయ పరిధిలో 'వార్డు సభ' నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్ స్టూడెంట్స్, రక్తహీనత గల పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించాలని, వారి జాబితాను తయారు చేయాలని కోరారు.

ముందుకు సాగని రబీ

(మొదటిపేజీ తరువాయి)

పెరిగింది. అయితే గతేడాది సాగుతో పోల్చడానికి వీల్లేదు. ఎందుకంటే కరువు వెంటాడింది. పంటలు దెబ్బతిన్నాయి. సాగు కాలేదు. కేంద్ర బృందాలు కూడా వచ్చి కరువును పరిశీలించాయి. ఈ ఏడాది సాగు కొంత పెరిగినప్పటికీ ఆశించిన వేగం లేదు. సాగులో ఉత్సాహం కనిపించడం లేదు. రైతులకు ఏం కావాలో చర్చించాలి. వ్యవసాయశాఖ అందుకు సన్నద్ధం కావాలి. సాగును పెంచే దిశగా రైతులను ప్రోత్సహించాలి. సాగర్ ఆయకట్టులో మాగాణికి అవకాశం ఉంది. అయితే నాట్లు కూడా ముమ్మరంగా లేవు. ఎగువప్రాంతంలోనే వరిసాగు కనిపిస్తోంది. నీటిపై స్పష్టత ఇవ్వనందున మాగాణి రైతులు కూడా సందిగ్ధంగానే గడిపారు. నీటి సమస్య లేనందున ఆరుతడి పంటల సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేవు. ఈ సమాచారం రైతులకు ఎంత మేరకు అందిందనేదీ స్పష్టత లేదు. సాగర్ ఆయకట్టులోనే ఈ ఏడాది పంటలకు గ్యారంటీ ఉంది. ఎందుకంటే నీటి లభ్యత ఉంది.

రుధిర 'ధారులు'

(మొదటిపేజీ తరువాయి)

క్రాస్ చేయబోయాడు. అదుపుతప్పి వెనక వైపు లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలతో రోడ్డుకు అవతలి వైపు గురవయ్య పడిపోయాడు. నాగమ్మ, పల్లవి లారీ టైర్ కిందపడటంతో అక్కడికక్కడే మతి చెందారు. మతిచెందిన నాగమ్మకు ముగ్గురు సంతానం. గాయాలపాలైన గురవయ్యను ప్రైవేటు వాహనంలో పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. ఎస్ఐ మహేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

త్రిపురాంతకంలో మరో ఇద్దరు..

త్రిపురాంతకం: మండలంలోని కేసినేపల్లి వద్ద 544డి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన ఘటన సోమవారం వేకువజామున జరిగింది. పల్నాడు జిల్లా, నగిరికల్‌కు చెందిన కొందరు తమ బంధువులకు చెందిన దశదినకర్మలో పాల్గొని.. ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో తెల్లవారుజాము సమయంలో కేశినేనిపల్లి సమీపంలోని రాగానే అందరూ బస్సు ఆపి.. మూత్రవిసర్జనకు దిగారు. అదే సమయంలో బస్సులో నుంచి గాలి వెంకటేశ్వర్లు(72) దిగి.. రోడ్డుకు అటువైపుగా మూత్రవిసర్జనకు వెళ్లారు. రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో విజయవాడ నుండి కర్నూలు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ తిరుపతి రావు (52)కు అకస్మాత్తుగా వెంకటేశ్వర్లు కనిపించడంతో అతడిని ప్రమాదం నుంచి రక్షించే క్రమంలో బస్సును పక్కకు తిప్పాడు. అప్పటికే బస్సు వెంకటేశ్వర్లుకు తగిలి.. టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సు నుజ్జునుజ్జయ్యింది. డ్రైవర్ తిరుపతిరావు బస్సు, లారీ మధ్యలో ఇరుక్కుపోయి మృతిచెందాడు. వెంకటేశ్వర్లు, దోపాలి బాయ్, శేషగిరిరావు, మనోహర్, వంశీ, విశాల్, హరీత్, సులేమాన్, షరీఫ్, సునీల్, నరేష్ కుమార్‌కు గాయాలయ్యాయి. వెంకటేశ్వర్లును నరసరావుపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతర క్షతగాత్రులను వై.పాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ తిరుపతిరావు అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్ఐ శివబసవరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

– ఈ ప్రమాదం జరిగిన సమయంలోనే చుట్టూ వున్న ప్రజలు గుంపులుగా ఉండటంతో అటు వైపుగా వెళ్లేందుకు ప్రయత్నించిన మిని లారీ, ఎదురుగా వస్తున్న మినీ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ 333/2023

కారంశెట్టి వెంకట గురు మధు సూదనరావు ...వాది

వర్సెస్

మాకినేని అమర సింహం ...ప్రతివాది

To

మాకినేని అమర సింహం తండ్రి వెంకట నరసింహం, పెట్రోల్ బంకు దగ్గర, చిన్న బస్టాండు, ఒంగోలు రోడ్డు, పొదిలి, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారం రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేది:11-12-2024 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడిన ఇందుమూలముగా తెలుసుకొనవలయును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:11-12-2024 ఇట్లు

తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్:9885636729.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.No : 34/2023

E.P.No :10/2020

ఇన్

OS No : 642/2014

Between

సయింపు వసంత .... DHR

వర్సెస్

ముల్లూరి ధనలక్ష్మిమరియు వగైరా ...JDRs

To

రావి వెంకట సుబ్బారావు,తండ్రి శ్రీరాములు,
R/o ముక్తినూతలపాడు గ్రామం,
ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల కేసులో మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపించినను ఉద్దేశ్య పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. ఈ కేసు తిరిగి వాయిదా తే 04-12-2024 ది కి వేసినారు కావున తేదీ04-12-2024న మీరు ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

పైనీడి సుబ్బారావు,
కర్నాటి వెంకటేశ్వరమ్మ
అడ్వకేట్స్, ఒంగోలు
సెల్ : 9618492955,
7396426680,

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ.నెంబర్ : 1672/2022

ఇన్

ఓ.ఎస్.నెంబర్ : 342/2022

బత్తుల చిన్నమ్మి ... పిటీషనర్ / వాది

వర్సెస్

పాలడుగు నాగేశ్వరరావు... రెస్పాండెంట్/ప్రతివాది

టు,

పాలడుగు నాగేశ్వరరావు, తండ్రి పిచ్చయ్య,
వయసు 42సం, హిందూ, వ్యవసాయం,
నివాసం : రామాపురం గ్రామం పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

దావాసమను

పై నెంబర్ దావా తేదీ : 26-11-2024దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు పిటిషన్ మరియు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 26-11-2024దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది : 18-11-2024

వాయిదా తేదీ : 26-11-2024 ఇట్లు

ఎస్.ఎం.బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9949435269.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కం ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

FC OP No : 166/2024

కొదమల షేక్ శారా .... పిటీషనర్

వర్సెస్

కొదమల స్పర్జన్ రాజు ....రెస్పాండెంట్

To

కొదమల స్పర్జన్ రాజు S/o బాలయేసు,
వయస్సు 30 సంవత్సరాలు, క్రిస్టియన్,
డోర్ నెంబర్ 257, షాదీ ఖానా దగ్గర,
పూలసుబ్బయ్యకాలనీ, పశ్చిమ మార్కాపురం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ ఎఫ్.సి.ఓ.పి నందు పీటీషనర్ విడాకుల నిమిత్తం దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు మీ నోటిసు నిమిత్తం తేదీ :14-12-2024కి వాయిదా వేసివున్నారు సదరు విషయంలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల పైతేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేనిచో మీ పరోక్షంలో విచారించి తీర్మానించుదురని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

N. ధనలక్ష్మి
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ : 9490175886

CHANGE OF NAME

I, MUVVALA PARDHA SARADHY (OLD NAME), S/O SRIHARI RAO R/o D.No. 4-99A, TALUKA OFFICE STREET, PODILI, PRAKASAM , DT , A.P. HAVE CHANGED MY NAME MUVVALA PARDHA SARADHY TO MUVVALA PARTHA SARATHY (NEW NAME) SAME AS INTIMATED TO THE GENRAL PUBLIC

IN THE COURT OF THE HON'BLE XI ADDL. DISTRICT & SESSIONS JUDGE, TENALI.

I.A. No. 58/2024 IN O.S. No. 7/2014

Between:

Bondalapati Rama Koteswara Rao ..... Petitioner/Plaintiff

AND

1.Damerla Rattamma & 12 others .... Respondents/Defendants

2.Anver Abdulbeg and 2 others To: ..... Respondents/Proposed Defendants

R-14. Anver Abdulbeg, S/o Mohammed Beg, Muslim, a/a 50 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

R-15. Mohammed Beg, S/o Anver Abdul beg, Muslim, a/a 24 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

R-16. Mohammed SaiBeg, D/o AnverAbdulbeg, Muslim, a/a 22 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

పైన పేర్కొన్న దావాలో పిటీషనరు మీపై ఒక పిటీషను దాఖలు చేసియున్నారు. మీకు ఎన్నిసార్లు గౌ|| కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ నోటీసలు వార్తాపత్రిక ద్వారా పంపించడమైనది. కావున మీరు ది. 28-11-2024న ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న గౌ|| కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(గౌ|| కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది: 28-11-2024

నన్నపనేని మాధవరావు,
న్యాయవాది, తెనాలి.
సెల్ : 94932 44873

IN THE COURT OF THE HON'BLE XI ADDL. DISTRICT & SESSIONS JUDGE, TENALI.

I.A. No. 57/2024 IN O.S. No. 7/2014

Between:

Bondalapati Rama Koteswara Rao ..... Petitioner/Plaintiff

AND

1.Damerla Rattamma & 12 others .... Respondents/Defendants

2.Anver Abdulbeg and 2 others To: ..... Respondents/Proposed Defendants

R-14. Anver Abdulbeg, S/o Mohammed Beg, Muslim, a/a 50 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

R-15. Mohammed Beg, S/o Anver Abdul beg, Muslim, a/a 24 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

R-16. Mohammed SaiBeg, D/o AnverAbdulbeg, Muslim, a/a 22 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

పైన పేర్కొన్న దావాలో పిటీషనరు మీపై ఒక పిటీషను దాఖలు చేసియున్నారు. మీకు ఎన్నిసార్లు గౌ|| కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ నోటీసలు వార్తాపత్రిక ద్వారా పంపించడమైనది. కావున మీరు ది. 28-11-2024న ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న గౌ|| కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(గౌ|| కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది: 28-11-2024

నన్నపనేని మాధవరావు,
న్యాయవాది, తెనాలి.
సెల్ : 94932 44873

IN THE COURT OF THE HON'BLE XI ADDL. DISTRICT & SESSIONS JUDGE, TENALI.

I.A. No. 59/2024 IN O.S. No. 7/2014

Between:

Bondalapati Rama Koteswara Rao ..... Petitioner/Plaintiff

AND

1.Damerla Rattamma & 12 others .... Respondents/Defendants

2.Anver Abdulbeg and 2 others To: ..... Respondents/Proposed Defendants

R-14. Anver Abdulbeg, S/o Mohammed Beg, Muslim, a/a 50 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

R-15. Mohammed Beg, S/o Anver Abdul beg, Muslim, a/a 24 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

R-16. Mohammed SaiBeg, D/o AnverAbdulbeg, Muslim, a/a 22 years, R/o 1st Ward, Old Town, Penumudi Road, Opp. Masjid, Repalle Town, Bapatla District, Repalle JCJC.

పైన పేర్కొన్న దావాలో పిటీషనరు మీపై ఒక పిటీషను దాఖలు చేసియున్నారు. మీకు ఎన్నిసార్లు గౌ|| కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు కావాలనే తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి అనుమతితో ఈ నోటీసలు వార్తాపత్రిక ద్వారా పంపించడమైనది. కావున మీరు ది. 28-11-2024న ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న గౌ|| కోర్టువారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

(గౌ|| కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది: 28-11-2024

నన్నపనేని మాధవరావు,
న్యాయవాది, తెనాలి.
సెల్ : 94932 44873

మహారాజశ్రీ శ్రీకాకుళం 4వ అదనపు జిల్లా మరియు SC&ST జడ్జ్ వారి కోర్టులో

IA.No:485/2023 in OS.No: 75/2017

Between:- **వడ్డి వెంకట విశ్వేశ్వరరావు వగైరాలు** .....పిటీషనర్లు/వాదులు

And:- **బూర్లె యర్రయ్య వగైరాలు** .....రెస్పాండెట్లు/ప్రతివాదులు

To,

R-23: గొటివాడ సుశీల, D/o గొటివాడ లేటు రామయ్య, సా|| డోర్ నెం: 15-7, చోడవరం గ్రామం, నరసన్నపేట మండలం, శ్రీకాకుళం జిల్లా, ప్రస్తుతం సా|| కిష్టుపురం గ్రామం, కోటబొమ్మాళి మండలం.

R-26: గొటివాడ సూరిడమ్మ, D/o లేటు గొటివాడ రామయ్య, ---Rest do--- ప్రస్తుతం సా|| ఒంగోలు టౌను మరియు మండలం, ప్రకాశం జిల్లా.

R-27: గొటివాడ రమణమ్మ, D/o లేటు గొటివాడ రామయ్య, ---Rest do--- ప్రస్తుతం శ్రీకాకుళం టౌన్ మరియు జిల్లా.

R-28: గొటివాడ మందారమ్మ, D/o లేటు గొటివాడ రామయ్య, ---Rest do--- ప్రస్తుతం సా|| ఒంగోలు టౌను మరియు మండలం, ప్రకాశం జిల్లా,

R-29: గొటివాడ ఆదిలక్ష్మి, D/o లేటు గొటివాడ రామయ్య, ---Rest do--- ప్రస్తుతం సా|| కరవంజి గ్రామం, జలుమూరు మండలం.

R-30: గొటివాడ అప్పన్న, S/o లేటు గొటివాడ రామయ్య, ---Rest do--- ప్రస్తుతం సా|| ఒంగోలు టౌను మరియు మండలం, ప్రకాశం జిల్లా .

పై నెంబరు దావాలో 7న ప్రతివాది అయిన గొటివాడ రామయ్య కాలం చేసినందున అతనికి మిమ్ములను వారసులుగా నిర్ణయించి దావాలో 23,26 నుండి 30 ప్రతివాదులుగా చేర్పించమని కోరుచు పిటీషనరులు పై నెంబరు పిటిషను దాఖలు చేసినందున యిందు విషయమై మీకు గల ఆక్షేపనలు **తే|| 29-11-2024 దిని ఉ 10.30 గం|| లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని మీ లాయరు గారి ద్వారా కాని హాజరై తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు Ex-parte తీర్మాణం జరపడమగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

// By orders of the court//

డి. సరళ కుమారి
న్యాయవాది
శ్రీకాకుళం, సెల్: 8247600229.

బాలల బంగారు భవిష్యత్‌కు కృషి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

బాలల బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కషిచేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మండల పరిధిలోని చదలవాడ గ్రామంలో బాలల బంగారు వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామాల్లోని బడిబయట పిల్లలను గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులను గురించి తెలుసుకోవాలన్నారు. వారిని ఓపెన్ పాఠశాలల్లో చేర్పించే విధంగా కషిచేయాలన్నారు. బాలకార్మికులు లేని సమాజం కోసం కృషి చేయాలన్నారు. బాలికలపై లైగింపు వేధింపులు, బాల్య వివాహాలు లేని సమాజం కోసం కషి చేయాలన్నారు. పసిపిల్లల నవ్వులే దేశానికి వెలుగులన్నారు వారి చదువులే భవిష్యత్‌కు నూతన బాటలు వేస్తాయన్నారు. బంగారు బాల్యంతోనే మహోన్నత ప్రపంచం సాధమన్నారు. అందుకు కోసం కషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బేబిరాణి, ఆర్‌డిఒ లక్ష్మిప్రసన్న, ఎంపిడి వై.మహలక్ష్మి, తహశీల్దారు ప్రవీణ్ కుమార్, ఎంఇఒలు రవి , రమణయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్దిపాడు : విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుచాలని డిఆర్‌డిఎ పీడీ వసుంధర తెలిపారు. మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు, ఇనమనమెల్లూరు, మద్దిపాడు పాఠశాలలో బంగారు బాల్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జ్యోతి, తహశీల్దారు సుజన్ కుమార్, ఎంఇఒ ఆంజనేయులు, మద్దిపాడు హెచ్‌ఎం కోటిరెడ్డి, ఇనమనమెల్లూరు హెచ్‌ఎం నూతక్కి కళ్యాణి, ఏడుగుండ్లపాడు సర్పంచి శిల్పా సౌందర్య, ఇనమనమెల్లూరు సర్పంచి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, జయలక్ష్మి, విద్యార్థులు, పాల్గొన్నారు.

శింగరాయకొండలో వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న డిఇఒ

కొత్తపట్నం : కొత్తపట్నం జిల్లా ఉన్నత పాఠశాలలో బంగారు బాల్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీరాజ్ అధికారి జి.వెంకటాద్రి నాయుడు, ఎంఇఒ-2 పద్మావతి, తహశీల్దారు మధుసూదన్, ఎంపిడిఒ శ్రీకష్ణ, ఎంఇఒలు తులసి కుమారి, పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మన్నం శ్రీదేవి, అంగన్‌వాడీ సూపర్ వైజర్ అనురాధ, స్కూల్ స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి : మండల పరిధిలోని పలు పాఠశాలల్లో బంగారు బాలోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలకు తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఒ రాఘవేంద్ర, ఎంఇఒలు నరసింహారావు, శివాజీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి కషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యత, సజనాత్మకత, పోటీతత్వం పెంచే విధంగా ప్రభుత్వం బంగారు బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : బంగారు బాల్యం వారోత్సవాలలో భాగంగా స్థానిక ఎంఆర్‌సిలో మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన,చిత్ర లేఖనం, వక్తత్వం,చిత్రకళ, లోగో లాంటి తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మండల ప్రత్యేక అధికారి కె.బేబీరాణి, ఎంపిడిఒ వై. మహాలక్ష్మి , తహశీల్దారు ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు ఈనెల 19న నిర్వహిస్తున్న జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు టి.రవి , ఇవి.రమణయ్య ,ఉపాధ్యాయులు తిరుమల, శ్రీనివాసులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : బంగారు బాల్యం వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలకు డిఇఒ ఎ. కిరణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల బాల్యం ఎంతో విలువైనదని తెలిపాడు. దాన్ని కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. బాలలకు సరైన బాల్యాన్ని అందించాలన్నారు. బాలల హక్కులు విద్యాహక్కు చట్టం. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చిన్నపిల్లల అక్రమ రవాణా, బాల్యవివాహాల నిర్మూలన గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ఎంపిడిఒ జయమణి మాట్లాడుతూ బాలల హక్కులను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలలో జిల్లా మత్స్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి కె.చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దారు టి.రవి, ఎంఇఒలు కె.శ్రీనివాసులు, అవుల శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ రిజ్వానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండపి : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బంగారు బాల్యం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో వివిధ రకాల పోటీలు నిర్వహించారు. మండల ప్రత్యేక అదికారి, హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాదు ఆద్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. పోటీలకు ఎంపిడిఒ రామాంజనేయులు, తహశీల్దారు పి.మురళి పర్యవేక్షించారు. వక్తృత్వ పోటీల్లో హ్యాపికిడ్స్ విద్యార్థి కె.జస్మిత, వ్యాసరచన పోటీల్లో శాంతినికేతన్ విద్యార్థి కె.శ్రీవిష్ణువర్ధన్, చిత్రలేఖనం పోటీల్లో అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని డి.శ్రీనిషిత , డ్రాయింగ్ పోటీలలో కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జె.సిరివల్లి , లోగో పోటీలలో పాపారావు పాఠశాల విద్యార్థి ఎన్.ప్రక్ష, నినాదాలు పోటీలలో పాపారావు పాఠశాల విద్యార్థి పి.ఆదిత్య విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు కె. సురేఖ, రామారావు, ప్రధానోపాధ్యాయులు చలపతి, సునన్నకుమార్, సుబ్బారావు, ఐసిడిఎస్ సిడిపిఒ మాధవీలత, పంచాయతీకార్యదర్శి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

బాలికపై బాలుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని అమ్మనబ్రోలు బీసీకాలనీలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. బీసీ కాలనీకి చెందిన 7 ఏడేళ్ల బాలిక స్థానిక పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. పాఠశాలకు ఆదివారం సెలవు కావడంలో తమ ఇంటి వద్ద ఆడుకుంటుంది. బాలిక తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లారు. ఈ క్రమంలో అదే కాలనీకి చెందిన 10వ తరగతి చదువుతున్న బాలుడు బాలిక ఇంట్లో ఎవరూ లేక పోవడాన్ని గమనించాడు. ఇదే అదనుగా భావించి బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. సాయంత్రం పొలం నుంచి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాలిక జరిగిన విషయం గురించి తెలిపింది. దీంతో వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపాడు. ప్రస్తుతం బాలిక ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతోంది.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి- పొన్నలూరు

మండల పరిధిలోని పలు గ్రామాలలో విద్యుత్ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. కందుకూరు డివిజన్ విద్యుత్ ఇఇ ఎం.నాగేశ్వరరావు, విజిలెన్స్ డిపిడిఇ పద్మావతి ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు ఈ తనిఖీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇఇ నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 2250 సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారికి రూ.68,000, అదనపు లోడు వినియోగిస్తున్న వారికి రూ.1,11,300, మాల్ ప్రాక్టీస్ కింద 9000 రూపాయలు, డైరెక్టు టాపింగ్ చేస్తున్న వారికి రూ.53,000 కలిపి మొత్తం రూ. 2,41,300 అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు.ఈ తనిఖీలలో ఎడిఇలు రాఘవేంద్రరావు, విజయబాబు , ఎఇలు రఘురామయ్య, మధుబాబు, సాంబశివరావు, రమేష్ బాబు, నరసింహారావు, లైన్‌ఇన్‌స్పెక్టర్లు కష్ణారావు, మాల్యాద్రి, లైన్‌మ్యాన్ రంగారెడ్డి, జెఎల్‌ఎంలు పాల్గొన్నారు.

27న మండల సమావేశం

ప్రజాశక్తి-కొండపి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 27న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రామాంజనేయులు తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

మాట్లాడుతున్న ఎఒ విజయకుమార్

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి-కొండపి

రైతులు పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని ఎఒ విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని కట్టుబడిపాలెం, కె.ఉప్పలపాడు, చోడవరం గ్రామాల్లో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులు పొగాకు పంటను పెద్దఎత్తున సాగు చేయకుండా ప్రత్యామ్నాయంగా శనగ పంట సాగు చేసుకోవాలన్నారు. పంట సాగు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. విత్తనాలు విత్తే సమయంలో విత్తనశుద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కొండలరావు, . జయలక్ష్మి, ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం విషయంలో రాజీపడొద్దు

జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్

ప్రజాశక్తి-శింగరాయకొండ

మధ్యాహ్న భోజనాన్ని రుచి చూస్తున్న డిఇఒ

ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో రాజీ పడొద్దని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. కిరణ్‌కుమార్ తెలిపారు. శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల గురించి సమీక్షించారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. అపాఠశాలకు వచ్చిన విద్యార్థినులకు సాయంత్రం పాఠశాల ముగిసే వరకూ ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపవద్దని సూచించారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారి తల్లిదండ్రులను పిలిపించి అప్పగించాలన్నారు. తల్లిదండ్రులు కాకుండా ఇతరులు ఎవరు వచ్చినా విద్యార్థినులను బయటకు పంపవద్దని తెలిపారు. పాఠశాలకు రాని వారికి పొరపాటున కూడా హాజరు నమోదు చేయవద్దని తెలిపారు. అలా చేయడం వల్ల సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. మహాలక్ష్మి, ఎంఇఒలు కత్తి శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ మేస్త్రీలను

విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న మేస్త్రీలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ,ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట గత 15 రోజులుగా నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మేస్త్రీలను విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. మేస్త్రీలను విధుల్లోకి తీసుకునే విషయంలో ప్రజా ప్రతినిధులు ,అధికారులు నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు .మేస్త్రీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.మహేష్, యూనియన్ నాయకులు సిహెచ్. వెంకటేశ్వర్లు, కె.ఆదినారాయణ, విజయ్, గోపి, భరత్, వెంకట్రావు, రమేష్, బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకికి బైపాస్‌రోడ్ నిర్మించాలి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - అద్దంకి

విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా మౌలిక సౌకర్యాలు అభివృద్ధి చేయడంలో మున్సిపల్ పాలక వర్గం, రాష్ట్ర ప్రభుత్వం తగిన జోక్యం చేసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం అద్దంకి ప్రాంతీయ 12వ మహాసభలు ఆదివారం జరిగాయి. మహాసభ ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను సీనియర్ నాయకులు కె రఘు చంద్ ఆవిష్కరించారు. సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో మహాసభలు జరిగాయి. తొలుత అమరులైన నేతలకు నివాళి అర్పించారు. ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తి మెజారిటీ లేక సంకీర్ణ ప్రభుత్వంగా సాగుతున్నప్పటికీ ప్రజా అనుకూల విధానాల కంటే కార్పొరేట్లకు అనుగుణంగా, మతతత్వ ధోరణలు పెంచేది లాగా పాలన సాగిస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజల కోసం, దేశం కోసం, లౌకిక తత్వాన్ని కాపాడటం కోసం సిపిఎం తన పోరాటాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రజలను కూడగట్టి మరింత బలంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం సాగించిన విధానాలనే తిరిగి కొనసాగిస్తుందని అన్నారు. విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.20వేల కోట్ల భారం వేసేందుకు సిద్ధమైందని అన్నారు. ఇవి కాక అధిక ధరలు, విచ్చలవిడిగా వెలిసిన మద్యం దుకాణాలతో కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో సిపిఎం కార్యకర్తలు ముందుండాలని చెప్పారు. ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కూడగట్టి పోరాటాలు నిర్మించాలని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి కావడంతో విస్తరించిన పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సౌకర్యాలు అభివృద్ధి కాలేదని అన్నారు. పట్టణంలో పిల్లల పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని కోరారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న గుండ్లకమ్మ నదిని కాపాడాలని అన్నారు. పట్టణ ప్రజలకు శుద్ధి చేసిన మంచినీళ్లను అందించాలని అన్నారు. అత్యంత ప్రమాదకరంగా ఉన్న నార్కెట్‌పల్లి – హైదరాబాద్ రాష్ట్ర రహదారికి ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. పండ్లు, కూరగాయలు, మాంసాహారాలకు చెందిన మార్కెట్ సౌకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న కాలంలో ఆయా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్మించాలని మహాసభ తీర్మానం చేసింది. అనంతరం అద్దంకి పట్టణ కార్యదర్శిగా తంగిరాల వెంకటేశ్వర్లు, సభ్యులుగా బి విజయ్ కుమార్, శరత్, పిటి రెడ్డి, ఆదాం, శారద ఎన్నికయ్యారు. అద్దంకి రూరల్, బల్లికురవ, సంతమాగులూరు మండలాల కమిటీ కార్యదర్శిగా పావులూరి రమణయ్య, కమిటీ సభ్యులుగా కొమరగిరి ప్రమీల, బొంత వీరయ్య, పూడ్లా ఆనందరావు, గొల్లపూడి అంజయ్య ఎన్నికయ్యారు.

తంగిరాల వెంకటేశ్వర్లు

పావులూరి రమణయ్య

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డిఓ ఎన్ రామలక్ష్మి

అర్జీలను సత్వరం పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా పిర్యాదుల వేదికలో ప్రజలు ఇచ్చే అర్జీలు పరిష్కరించాలని ఆర్డిఓ రామలక్ష్మి చెప్పారు. స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో సోమవారం ప్రజాపిర్యాదుల వేదికలో ఐదు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో చిలుమూరు లంక గ్రామానికి చెందిన కోట విజయ్ కుమార్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని 5వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన షేక్ జానీ కుమారుడు షేక్ మహమ్మద్ గౌస్ తన ఇంటికి దారి నిర్మించాలని కోరారు. దిండి గ్రామానికి చెందిన పిన్నిబోయిన నారాయణ కుమారుడు పిన్నిబోయిన స్వాములు దిండి గ్రామ సర్వే నెంబర్ 74లో ఎకరం 0.05 1/2 సెంట్లు స్థిరాస్తి ఇంటి స్థలం కలదని, సదరు స్థలంను సర్వే చేయించి సర్వే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, పెసర్లంక గ్రామం నుంచి యన్నం సురేష్ అనువారు తన తండ్రికి ప్రభుత్వం ఎకరం 1-04 సెంట్లు పంట భూమి ఇచ్చారని, వీరి పొలాన్ని అక్రమంగా ఆక్రమించి రోడ్డు వేసినారని, తన పొలంలో వేసిన రోడ్డుని తొలగించి, రోడ్డు వేసిన నిందితులపైన, వారికి సహకరించిన అధికారులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అర్జీ ఇచ్చారని తెలిపారు. చీకటి బుల్లి కోటయ్య అనే వ్యక్తి తమ వీధిలో మురుగనీరు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని కాలువ పొంగినప్పుడు జనాలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, మురుగు కాలువ తవ్వించి ఇబ్బంది లేకుండా చూడాలని అర్జీలు అందజేసినట్లు తెలిపారు. వీటిని పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు పంపినట్లు తెలిపారు.

ట్రైబల్స్‌తో మాట్లాడుతున్న ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు

ఆధార్, రేషన్ తప్పనిసరి..

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని తహశీల్దారు కార్యాలయ సమీపంలో రోడ్లపై నివాసం ఉంటున్న సంచార జాతుల కుటుంబాలకు నివేశన స్థలాలు ఏర్పాటు చేసేందుకు ఆధార్, రేషన్ కార్డులు తప్పనిసరని, తద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించబడతారని ఆర్డీఓ టి చంద్రశేఖర్ నాయుడు అన్నారు. పట్టణంలోని రోడ్లపై నివాసం ఉంటున్న సంచార జాతుల బాధితులు తమకు నివేశన స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం రాత్రి వేళలో నిద్రించేందుకు చిన్నపిల్లలతో ఇబ్బందులకు గురికాకుండా కమిషనర్ అబ్దుల్ రషీద్ మూడు రోజుల్లో తాత్కాలికంగా నైట్ షెల్టర్‌ను ఏర్పాటు చేస్తారని అన్నారు. అతి త్వరలో నివేశన స్థలాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దారు అర్జున్ ఉన్నారు.

'కుల జనగణన' ప్రారంభించాలని వినతి

ప్రజాశక్తి - బాపట్ల

కుల జనగణన లెక్కింపు ప్రారంభించి వెనుకబడిన వర్గాల ఉన్నతికి తోడ్పడాలని సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కులగణన పారదర్శకంగా చేయాలని కోరారు. సిపిఎం జిల్లా నాయకులు కె శరత్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బక్కా వెంకట రామకృష్ణారెడ్డి, ఆట్ల పోలిరెడ్డి, ఆసోది కృష్ణారెడ్డి, విసికె పార్టీ నాయకులు రేగులగడ్డ చంద్రశేఖర్, సమాజవాది పార్టీ నాయకులు లంబు సాంబయ్య, ఆప్ జిల్లా అధ్యక్షులు ఆట్ల బాలాజీరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ధోనెపూడి దేవరాజ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తల ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి వరకు వెళ్లి ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ముందుకు రావడంలేదని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి ధనలక్ష్మి, కార్యదర్శి ఎం వెంకటేశ్వరమ్మ అన్నారు. మెడికల్ అండ్ హెల్త్ అధికారులు మధ్య జరిగిన ఒప్పందాల జీఓలు ఇవ్వాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఆశా కార్యకర్తల సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయ ప్రవేశ ద్వారం వద్ద రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం కోసం 2024 ఫిబ్రవరిలో మెడికల్ అండ్ హెల్త్ కుటుంబ సంక్షేమశాఖ అధికారులు, యూనియన్ నాయకులతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జీఓలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. 9 నెలలు కావస్తున్న ఆయా జీఓలు విడుదల కాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో చిత్తశుద్ధి లేకపోవటంతో అనేక మంది ఆశా కార్యకర్తలు అవకాశాలు కోల్పోయారని అన్నారు. 60ఏళ్ల నుండి 62ఏళ్లకు వయో పరిమితి పెంపుదల చేసి జీఓ రాకపోవడంతో అనేమంది ఉద్యోగ విరమణ చేశారని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడంలేదని అన్నారు.

ధర్నా వద్ద మాట్లాడుతున్న సిహెచ్ మజుందార్

అనేకమంది మరణించారని తెలిపారు. వీరికి భీమ సౌకర్యం వర్తించలేదని తెలిపారు. ఫీల్డ్ వర్క్,సెంటర్ వర్క్, పనిచేయని సెల్ ఫోన్‌తో అధిక శాతం కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా కోశాధికారి కె వెంకటేశ్వరమ్మ, ఝాన్సీ, శాంతకుమారి, రాధ, బుజ్జి, వాణి, సిఐటియు నాయకులు కె శరత్, జె శామ్యేలు పాల్గొన్నారు.

అద్దంకి : గతి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్, తహశీల్దారు కార్యాలయాల వద్ద జరిగిన ధర్నాల్లో భాగంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద మోదేపల్లి పీహెచ్‌సి పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు సోమవారం ధర్నా చేశారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల మస్తాన్, బి ధనమ్మ పాల్గొన్నారు.

మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో ఉన్న మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరుతూ ప్రజా సమస్యల వేదికలో సిఐటియు అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సంయుక్త కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ ఝాన్సీరాణి మాట్లాడుతూ పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్‌వాడీ మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్ నిర్వహణకు కార్యకర్త, హెల్పర్ రెండు కలిపి చేయటం వల్ల భారం పెరుగుతుందని, మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని జీఓ ఉన్న సక్రమంగా అమలు కావడం లేదని అన్నారు. అత్యవసర సందర్భంలో, వేసవిలో మినీ వర్కర్లకు ఎటువంటి సెలవులు ఇవ్వడం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదని పేర్కొన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా మార్చాలని గతంలో 42రోజుల సమ్మె సమయం సందర్భంగా ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు. ఈ సెంటర్ల నిర్వహణ గురించి సర్వే చేసినప్పటికీ నేటికీ జీఓ ఇవ్వలేదని పేర్కొన్నారు. వెంటనే మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. గ్రేడ్ 2 సూపర్వైజర్ పోస్టులకు మినీ వర్కర్లకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి సీతామహాలక్ష్మి, ఎన్ హేమాలిని, బుజ్జి, రత్నకుమారి, శివపార్వతి, వరలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ పాల్గొన్నారు.

సమస్యలపై వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణం నిలిపేయాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నిధులతో విజిలిపేట దండుబాటలో రూ.8కోట్ల వ్యాయంతో నిర్మించ తలపెట్టిన మురుగు నీటి శుద్ధి కేంద్రం (ఎస్టిపి) నిర్మాణాన్ని నిలిపేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ బాబూరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజల నివాసాలకు, మంచినీటి చెరువుకు దగ్గర్లో ఈ ప్లాంట్ నిర్మాణం చేయ తలపెట్టడం దుర్మార్గమని అన్నారు. ఈ ప్లాంటుకు దగ్గరలోనే పాఠశాల ఉందని తెలిపారు. ఈపాటికే మురుగునీటి పారుదల లేక నీరు నిల్వ ఉండి పశువులు ఆ మురుగు నీరు త్రాగి మృత్యు వాత పడుతున్నట్లు పేర్కొన్నారు. భూగర్భ జలాల కలుషితంతో పంట పొలాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడే ట్రీట్మెంట్ ఏర్పాటు చేయడం వల్ల మరింత ఆందోళనకు గురిచేయడమే అన్నారు. ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా విడుదలయ్యే దుర్గంధం వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం వుందని తెలిపారు. నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాల్సిన మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రజలకు నివాసాలకు దగ్గరలో ఏర్పాటు చేయడం దుర్మార్గం అన్నారు. మున్సిపల్ అధికారులు ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని రద్దు చేయాలని కోరారు. ట్రీట్మెంట్ ప్లాంట్ నిలిపేయక పోతే స్థానిక ప్రజలను కలుపుకొని తీవ్ర ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. నిర్మాణాన్ని అడ్డుకుంటామని తెలిపారు. అధికారులు తక్షణం స్పందించి ప్లాంట్ నిర్మాణం ఆపాలని కోరారు.

రేషన్ దుకాణాలకు నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి - రేపల్లె

రెవెన్యూ డివిజన్ పరిధిలోని 46రేషన్ దుకాణాలకు మూడు బైఫరికేషన్ దుకాణాలకు ఈనెల 28లోగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆర్డిఓ ఎన్ రామలక్ష్మి తెలిపారు. 18 నుండి 40ఏళ్లలోపు వయసు కలిగి ఉండి మండలంలోని గ్రామంలో నివాసం కలిగి ఉండాలని ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు ఆయా గ్రామ పరిధిలో నివాస యోగులై ఉండాలని తెలిపారు. చౌక ధరల దుకాణం దరఖాస్తు చేయు అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. దరఖాస్తులు ఈనెల 29న పరిశీలన, అదే రోజు అర్హులైన అభ్యర్థుల జాబితా ప్రకటన చేస్తామని, 5న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మితవాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మితవాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి తెలిపారు. సిపిఎం ఒంగోలు నగర మహాసభ స్థానిక సుందరయ్య భవనంలో నిర్వహించారు. మహాసభ ముగింపు సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారన్నారు. అనేక దేశాలలో ప్రభుత్వాలు మారాయన్నారు. బంగ్లాదేశ్, శ్రీలంకలో జరిగిన ఎన్నికల్లో వామపక్ష నాయకులు అధికారాన్ని చేపట్టారని తెలిపారు, దేశంలో కార్మిక,కర్షక ఉద్యమాలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్మిక, కర్షకుల ఐక్యతతో రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు సాగించాలని కోరారు. అందులో భాగంగా ఈనెల 26న కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. హిందుత్వ శక్తులు మహిళలు, దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నాయన్నారు. గత సంవత్సర కాలంగా మణిపూర్‌లో మారణహోమం జరుగుతున్న తగిన చర్యలు తీసుకోలేదన్నారు. రానున్న కాలంలో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సన్నద్ధం కావాలని

మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

పిలుపునిచ్చారు. సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో అభివద్ధి నామమాత్రంగా ఉందన్నారు. నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మహాసభలో పలు తీర్మానాలు చేసినట్లు ఆయన వెల్లడించారు. మంచినీరు, డ్రైనేజీ, మురుగునీరు, పోతురాజు కాలువ ఆధునీకరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శ్మాశాన వాటికలు, ట్రాఫిక్ సమస్య, బస్ షెల్టర్స్ ఏర్పాటు, పరిశ్రమలు, ఇంజినీరింగ్ కాలేజీలు, ఊరచెరువు అభివద్ధి, ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు, సిటీ ఆర్‌టిసి బస్సుల ఏర్పాటు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇల్లు తదితర సమస్యలపై మహాసభ తీర్మానాలు చేసిందని తెలిపారు రాబోవు కాలంలో పై సమస్యల పరిష్కారానికి ఆందోళన కొనసాగిస్తామన్నారు.

సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శిగా చీకటి శ్రీనివాసరావు

మహాసభ ముగింపు సందర్భంగా 13 మందితో సిపిఎం నగర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర కార్యదర్శిగా చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శి వర్గ సభ్యులుగా జి.రమేష్, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులుగా ఎస్‌డి. హుస్సేన్, టి.మహేష్, ధారా వెంకటేశ్వర్లు, బివి.రావు, జి.ఆదిలక్ష్మి, కె.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-కనిగిరి

తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి. కేశవరావు ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ డేనియల్ జోసెఫ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కనిగిరి పెద్దచెరువు, నాగల చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్చి ప్రజలకు ఇంటింటికీ కుళాయిల ద్వారా సురక్షిత జలాలను అందించాలని డిమాండ్ చేశారు. కనిగిరి ప్రాంత ప్రజల నీటి సమస్య పరిష్కరించిన తర్వాతే

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

మున్సిపల్ ఎన్నికలకు వెళ్తామని ఎన్నికలకు ముందు ప్రచారంలో ప్రస్తుత పాలకులు హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకూ కనిగిరి ప్రాంత ప్రజల నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నీటి సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె. బషీరా, ప్రసన్న, శాంతకుమారి, నరేంద్ర, పిచ్చయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రానున్న కాలంలో భవిష్యత్ కమ్యూనిస్టులదే

సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రానున్న కాలంలో భవిష్యత్ కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ జాలా అంజయ్య తెలిపారు. మండలపరిధిలోని అమ్మనబ్రోలు గ్రామంలో సిపిఎం మండల 7వ మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రపంచదేశాల్లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. అందుకు నిదర్శనం శ్రీలంకలో అధ్యక్ష, పార్లమెంట్ ఎన్నికల్లో గతపాలకులపై వ్యతిరేకతతో వామపక్ష అభ్యర్థులను గెలిపించారన్నారు. వెనుజులా ఎన్నికల్లో అమెరికా కుట్రలను తిప్పి కొట్టారన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, పెట్టుబడి దారీ విధానం ఫలితంగా ప్రపంచదేశాల్లో అనేక మార్పులు చోటుచేసు కుంటున్నాయన్నారు. భారతదేశ ప్రధాని మోడీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగమూ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్ని కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేశారన్నారు. వ్యవసాయం రంగం సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో రైతుల రుణాలు రద్దు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్నట్లు తెలిపారు. అయితే అంబానీ, అదానీ లాంటి వారికి రూ.12. 800 కోట్ల రుణాలు రద్దు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే చెందుతున్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మోదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా బిజెపికి 400 సీట్లు వస్తాయని ఊదర గొట్టారన్నారు. అయితే వామపక్షాలు అన్ని పార్టీలను కూడగట్టి బిజెపిని


మాట్లాడుతున్న జాలా అంజయ్య

కేవలం 230 సీట్లకే పరిమితం చేసినట్లు తెలిపారు. మనరాష్ట్రంలోని టిడిపి కూటమి మద్దతుతోనే కేంద్రంలో తిరిగి బిజెపి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు రూ.18వేల కోట్ల భారం ప్రజలపై భారం మోపుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని టిడిపి కేంద్రం చెప్పినట్లు పాలన సాగిస్తుందన్నారు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం పాటించాలని రాష్ట్రం మొత్తం తిరగడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల నాయకత్వాన భవిష్యత్ ప్రణాళిక రూపొందించి ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే రాష్ట్రప్రభుత్వం పాలన సాగి స్తుందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ బిల్లులు తగ్గిస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ భారాలు తగ్గించకపోగా స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీకి శ్రీకారం చుట్టారన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సమస్యలపై ప్రజలను చైతన్యపరచి పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై పోరాడిన ఉద్యమాల గురించి వివరించారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం జెండాను ఆవిష్కరించారు.

సిపిఎం మండల కార్యదర్శిగా శ్రీకాంత్

మహాసభల అనంతరం 9 మందితో సిపిఎం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా తూమాటి శ్రీకాంత్, మండల కమిటీ సభ్యులుగా జె. జయంతిబాబు, కాకాని సుబ్బారావు, ఉప్పుగుండూరి వెంకటేశ్వర్లు, నలతోటి రామారావు, అన్నవరపు చిరంజీవి, జె. సంజీవరావు, కొమరగిరి రామాంజనేయులు, రావెళ్ల వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె.జయంతిబాబు, మండల నాయకులు జి. బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలో డిసెంబర్ 13,14,15 తేదీల్లో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 13న సాయంత్రం చీమకుర్తిలో నిర్వహిస్తున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభల జయప్రదానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్‌కె.మాబు, జిల్లా నాయకులు కాలం సుబ్బారావు, పమిడి వెంకట్రావు, పూసపాటి వెంకట్రావు, సిపిఎం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు బెజవాడ శీను, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, శీలం ఆదినారాయణ, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, టి.రామారావు, సిహెచ్.కొండయ్య పాల్గొన్నారు.

కంప్యూటర్‌ను అందజేస్తున్న నల్లూరి ఫౌండేషన్ ప్రతినిధులు

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని కెవి.పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నల్లూరి ఫౌండేషన్ అధినేత, ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకట శేషయ్య కంప్యూటర్‌ను బహూకరించారు. బంగారు బాలోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కంప్యూటర్ అందజేశారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. దాతల సహకారం అవసరమని పేర్కొన్నారు. విద్యాభివద్ధికి సహకారం అందిస్తున్న నల్లూరి ఫౌండేషన్ అధినేత నల్లూరి వెంకట శేషయ్యను అభినందించారు. శేషయ్య లాంటి దాతలు ప్రభుత్వ పాఠశాల అభివద్ధికి సహకరించడానికి ముందుకు రావాలని కోరారు. తహాశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఒ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నల్లూరి ఫౌండేషన్ ప్రతినిధులు పాలడుగు వెంకటనారాయణ కంప్యూటర్ , సిపియును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. పీరు సాహెబ్, గ్రామ సర్పంచి బక్క శ్రీనివాసరావు, ఎంపిటిసి వేమా అశ్విని, వార్డు మెంబర్లు పుట్టా శ్రీనివాసరావు, గోరంట్ల ప్రసాద్, పమిడి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్ పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - మద్దిపాడు

మండల పరిధిలోని నేలటూరు గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి కష్ణమోహన్ రెడ్డి, సురేష్, ఎం.మురళి, దేవాబత్తిన ప్రసాద్, మండవ గోపీనాథ్, వెంకటేశ్వర రెడ్డి,, స్థానిక టిడిపి నాయకులు,. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సహాయం చేస్తున్న సహృదయ ఫౌండేషన్ ప్రతినిధులు

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెంలో వారం రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురై ఇల్లు పూర్తిగా దగ్ధమైన బాధితుడు పులపాటి నాగరాజు కుటుంబానికి సహృదయ ఫౌండేషన్ సహకారంతో రూ.15వేలు విలువైన బియ్యం, వంట పాత్రలు, బట్టలను తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, సర్పంచి టి కృష్ణమోహన్ చేతుల మీదగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మన రాష్ట్రానికి చెందిన వారు అమెరికాలో స్థిరపడి పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో సహృదయ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో పేదలకు, వెనుకబాటు గురైన పేద వర్గాలకు, విపత్తులు వచ్చినప్పుడు ఆదుకోవడానికి ఫౌండేషన్ వారు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఒ వెంకటరత్నం, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల్లో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన అలవాట్ల మీద అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. సదస్సులో స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ నిర్మల గ్లోరీ మాట్లాడుతూ ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత ఎక్కువగా విద్య అభ్యసించవచ్చని పేర్కొన్నారు. భోజనానికి ముందు చేతులను నిత్యం శుభ్రం చేసుకోవాలని అన్నారు. ధూమపానం, మద్యపానం పట్ల ఆకర్షితులు కాకూడదని అన్నారు. ఎక్కువగా ఆకుకూరలు, పండ్లు, పండ్ల రసాలు ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ఆరోగ్యమే మహాబలమనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరావు, హెచ్‌ఎం చందలూరు రామకోటేశ్వరరావు, బిఎఫ్‌ఎ కోఆర్డినేటర్ మాచర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

పొగాకు సాగు తగ్గించి అపరాల పంటలు సాగు చేసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని జార్లపాలెం రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పొగాకుకు ప్రత్యామ్నాయ పంటగా శనగ సాగు చేస్తే రాయితీపై విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. శనగ, మొక్కజొన్న, మినుము పంటలకు డిసెంబర్ 15లోపు పంటల భీమా చేయించుకోవాలని సూచించారు. శనగ, మినుము, మొక్క జొన్న సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ వీరశంకర్ పాల్గొన్నారు.

20న పర్చూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి - పర్చూరు

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 20న ఎస్‌కెపిఆర్ డిగ్రీ కాలేజీ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి ప్రణయ్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు హెటిరో డ్రగ్స్, అమరరాజా, టాటా క్యాపిటల్, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డ్స్ కంపెనీలు హాజరవుతాయని, 100కుపైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల విద్యార్హతను బట్టి రూ.10వేల నుండి రూ.20వేల వరకు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఎస్‌ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, బిఎస్సి, ఎంఎస్సి (కెమిస్ట్రీ), ఎంబిఎ, పిజి వరకు చదువుకున్న, 18నుండి 30ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు బయోడేటా లేదా రెస్యూమ్, సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9988853335, 6302764962 నంబర్లో సంప్రదించాలని కోరారు.

ఎమ్మెల్యే ఏలూరికి విజనరీ లీడర్ అవార్డు

- లండన్ బ్రిటీష్ పార్లమెంట్ వేదికగా అవార్డు ప్రకటన
- గతంలోనూ జాతీయ ఆదర్శ యువ ఎమ్మెల్యే పురస్కారం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుకు 2024 విజనరీ లీడర్ అవార్డు లభించింది. బ్రిటిష్ పార్లమెంట్ లండన్ వేదికగా ఈ అవార్డు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ ప్రకటించింది. 'ప్రజల కోసం, ప్రగతి కోసం' అనే నినాదంతో ప్రతినిత్యం ప్రజా శ్రేయస్సు కాంక్షించే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు అరుదైన గౌరవం దక్కింది. ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రజా నేత ఏలూరి సాంబశివరావుకు లండన్ పార్లమెంట్ వేదికగా అక్కడ ప్రముఖుల సమక్షంలో అంతర్జాతీయ పురస్కారం ఇస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే వివిధ అవార్డులు అందుకున్న ఆయన నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారాన్ని అందజేసినట్లు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ పేర్కొంది. దార్శనిక నేతగా, సమాజం పట్ల అంకితభావం కలిగి, ప్రజలతోనే ఉంటూ నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని పేర్కొంది. ప్రజల కోసం అందరికంటే భిన్నంగా వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుడుతూ నూతన ఆవిష్కరణలకు ఏలూరి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు.

అతిరథ మహారథుల సమక్షంలో

యునైటెడ్ కింగ్ డమ్ పార్లమెంట్ వేదికగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజనరీ లీడర్ అవార్డు ప్రకటించారు. అతిరథ మహారథుల సమక్షంలో జరిగిన ఈ అవార్డుల వేడుక కన్నుల పండుగగా జరిగింది. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ హానర్ ఇంగ్లాండ్ ప్రతినిధులు దివాకర్ సుకుల్, జాన్ రైన్‌ఫోర్డ్, లండన్ పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర శర్మ, నవేందు మిశ్రా అవార్డును ప్రకటించారు.

ఏలూరిని అభినందిస్తున్న చంద్రబాబు

గతంలోనూ జాతీయ పురస్కారం

2020లో ఎమ్మెల్యే ఏలూరి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ ఆదర్శ యువ ఎమ్మెల్యే అవార్డు అందుకున్నారు. ఈ అవార్డుకు దక్షిణ భారతదేశం నుంచి ఏలూరి అతిరథ మహారథుల చేతుల మీదుగా అందుకున్నారు. మీట్ వరల్డ్ పీస్ యూనివర్సిటీ, భారత స్టూడెంట్ పార్లమెంట్ సంస్థల ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాజపథ్ మౌలానా ఆజాద్ రోడ్డులోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డు అందుకున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఈ అరుదైన అవకాశం లభించింది. ప్రజలకు అందుబాటులో ఉండటం, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడం, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం, విద్య, వైద్యానికి పెద్దపీట వేయడం వంటి అనేక అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని అవార్డును అందజేశారు.

ఆనందోత్సహాలు

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు అంతర్జాతీయ పురస్కారం లభించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు మంత్రులు, రాజకీయ నేతలు, నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత పాటుపడాలని, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని డిఎస్‌పి ఎ శ్రీనివాసరావు సూచించారు. స్థానిక శారద ఐటిఐ కాలేజీ నందు డ్రగ్స్, ర్యాగింగ్‌పై సోమవారం అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. చాలా మంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని అన్నారు. కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి పదార్థాలు డ్రగ్స్ కిందకి వస్తాయి, వాటికి విద్యార్థులు ఏ విధంగా ఆకర్షితులు అవుతారనే అంశాలు వివరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. యువత మంచి ఆలోచనలు కలిగి ఉండాలని చెప్పారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగి స్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసులకు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. విద్యార్థులం దరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగా లని చెప్పారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించాల్సిన రహదారి నియమ నిబంధనలు వివరించారు. కార్యక్రమంలో శారద ఐటిఐ కాలేజి కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ, న్యాయవాది దారం సాంబశివరావు, ప్రిన్సిపల్ జ్యోత్స్న, ఆర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌పై అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - వేటపాలెం

విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్‌ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పందిళ్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు హెచ్‌ఎం మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. బహుమతులు, దుస్తులకు పరిశ సాయి వినయ్ గౌడ్, మద్దులూరి మహేంద్రనాథ్ రూ.25వేలు సమకూర్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఎం వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని చెప్పారు. అందుకు తగిన గ్రౌండ్, వాతావరణం, యువకులైన పిడిలు పాఠశాలలో ఉన్నారని అన్నారు. వీటిని ఉపయోగించుకొని విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని కోరారు. ఇందుకోసం వినయ్ గౌడ్, మహేంద్ర నాథ్ వంటి యువకులు ఆర్థిక సహకారం అందించినదుకు అభినందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ చెరుకూరి రాంబాబు, పసుపులేటి సాయి, ఉదయ్, తేజ, లలిత్, పిడిలు కె నాగేశ్వరరావు, టి వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, శివశంకర్, పంచాయితీ సెక్రటరీ తాటి మాల్యాద్రిరావు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న ఎస్‌ఐ ఎం వెంకటేశ్వర్లు

నాటు బండి ఎడ్ల పోటీలు ప్రారంభిస్తున్న శివప్రసాద్

రాష్ట్రస్థాయి నాటు బండి ఎడ్ల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించడం ద్వారా రైతులకు, పశు పోషకులకు ఉత్తేజాన్ని పెంపొందించి పశువుల పెంపకం అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలుగుదేశం నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని ఆరుంబాక పంచాయతీలో రాష్ట్రస్థాయి నాటు బండి పూటి ఎడ్ల పోటీలను సోమవారం ప్రారంభించారు. దాతల సహాయ సహకారాలతో పోటీల్లో పాల్గొన్న పశు పోషకులకు నగదు బహుమతులను నిర్వాహకులు అందజేయనున్నారు. న్యూ జూనియర్ విభాగంలో పోటీలు నిర్వహించగా 21జతలు పోటీల్లో పాల్గొంటున్నాయి. మంగళవారం జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నారు. న్యూ జూనియర్ విభాగంలో మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మొదటి 8 స్థానాలు పొందిన ఎడ్ల జతలకు నగదు బహుమతులు అందజేయ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సీనియర్, జూనియర్ భాగాల్లో కలిపి మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.20వేల చొప్పున మొదటి ఆరు స్థానాలు పొందిన ఎడ్ల జతలకు నగదుతోపాటు జ్ఞాపికను అందజేయనున్నట్లు తెలిపారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వరి ధాన్యం మద్దతు ధరకు రైతులు అమ్ముకోవాలని, తక్కువ ధరకు అమ్మ రాదని ఎఒ టి బాలాజీ గంగాధర్ రైతులకు తెలిపారు. వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బలుసులపాలెం, తుమ్మల పాలెం పంచాయతీల్లో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం వరి ధాన్యం అమ్ముకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. సాధారణ రకం ధాన్యం క్వింటా రూ.2300, 75కేజీల బస్తా ధర రూ.1725, 40కేజీల బస్తా ధర రూ.920గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎ గ్రేడ్ రకం క్వింటా రూ.2320, 75కేజీల బస్తా ధర రూ.1740, 40కేజీల బస్తా ధర రూ.928గా నిర్ణయించిందని తెలిపారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అక్కడ ధాన్యం అమ్ముకోవచ్చని సూచించారు. ఈ మేరకు కరపత్రాలను ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. కొనకాల రవి కిరణ్, చీరాల శివరామ కృష్ణరెడ్డి, పేరం శంకర్ బాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ప్రజావేదిక

ప్రజాశక్తి - అద్దంకి

కలెక్టర్ ఆదేశాలతో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల వేదిక నిర్వహించ నున్నట్లు కమిషనర్ డి రవీంద్ర తెలిపారు.

పర్చూరు : ప్రతినెల 3వ శుక్రవారం వికలాంగుల కొరకు కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించి అర్జీలు తీసుకోనున్నట్లు ఎంపిడిఒ ప్రద్యుమ్నకుమార్ తెలిపారు.

వేమూరు : దివ్యాంగులు, గిరిజనులకు కలెక్టర్ కార్యాలయంలో ప్రతి నెల 3వ శుక్రవారం దివ్యాంగులకు, 4వ శనివారం గిరిజనులకు గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దాసు సుశీల తెలిపారు.

యద్దనపూడి : తహశీల్దారు కార్యాలయంలో గ్రీవెన్స్ జరుగుతుందని తహశీల్దారు రవి కుమార్ తెలిపారు.

సంతమాగులూరు : నేడు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక చీరాల ఆర్‌డిఒ ఆధ్వర్యంలో జరుగుతుందని తహశీల్దారు కె రవి బాబు తెలిపారు.

నిజాంపట్నం : ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి నిర్దిష్ట గడువులోపు పరిష్కరించే ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ మండలం, మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించనున్నట్లు తహశీల్దారు షాకీర్ పాషా సోమవారం తెలిపారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

ఉమ్మడి ప్రకాశం జిల్లా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన ఏకైక ప్రధానోపాధ్యాయుడు కోట వెంకట శ్రీనివాసరావు, ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన పూరూరి జ్యోతి నిర్మల పనిచేస్తున్న చక్రాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు షేక్ శంషుద్దీన్ అధ్యక్షతన సోమవారం అభినందన సభ నిర్వహించారు. సభలో సర్పంచి గోగులమూడి నగేష్, ఎంఇఒలు గంగాధరరావు, సుధాకరరావు, బలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం డోలా పద్మావతి మాట్లాడారు. జ్యోతి నిర్మల నిబద్ధత, చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వడ్లవల్ల వీరనారాయణ ప్రత్యేకంగా అభినందించారు. తిమ్మాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం పెంట్యాల గంగాధరరావు, కెవి శ్రీనివాసరావు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ, పూనూరి కులదీప్, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - సంతమాగులూరు

బాలల హక్కులు పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎపి బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులతో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. సమాజంలో బాల్య వివాహాలు పూర్తిగా నిరోధించాలని చెప్పారు. బాలలంతా బడిలో చేరి చదువుకునేలా చూడాలని పేర్కొన్నారు. బాలల ఎదుగుదలకు సంతులిత పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. ఆదరణ, రక్షణ లేని బాలలను గుర్తించి వారిని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి పుచ్చకాయల నాగేశ్వరరావు, ఎంపిపి వై ఎలమంద, తహశీల్దారు కె రవిబాబు, ఎంపిడిఒ జ్యోతిర్మయి, సిడిపిఒ డి రాధ, సిఐ కె వెంకటరావు, ఎస్ఐ పట్టాభి రామయ్య, ఎపిఎం హనుమంతరావు, ఎంఈఓ వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పశుగణనకు వివరాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పర్చూరు

భారత ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ శాఖ ప్రతి ఐదేళ్లకు ఒకసారి మండలాల్లోని అన్ని గ్రామాల్లో పశువుల లెక్కింపు జరుగుతున్నదని పశు సంవర్ధక శాఖ ఎడి మాధవి తెలిపారు. ఇంటి వద్దకే వచ్చే అన్యుమరేటర్లు పశువుల వివరాలు అడుగుతారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని కోరారు.

108 ఉద్యోగుల రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - బాపట్ల

కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో 108 సేవల ద్వారా కరోనా బారిన పడిన ప్రజలకు అవిశ్రాంతంగా వైద్య సేవలు అందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడటంలో ప్రధాన భూమిక నిర్వహించిన 108 వాహనంలో పనిచేసే సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా108 వర్కర్ల జిల్లా కార్యదర్శి హరిబాబు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ, ట్రైబల్ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలకు పురిటి నొప్పుల సమయంలో వారిని చేరుకొని సకాలంలో ఆసుపత్రులకు చేర్చడంతో బాటు మార్గం మధ్యలోనే ప్రసవం జరిగితే మాత, శిశు మరణాలు రేటును తగ్గించడంలో కీలక పాత్ర పోషించామని అన్నారు. బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న 108 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించక పోగా నూరు శాతం నిధులను ప్రభుత్వమే చెల్లిస్తూ నిర్వహణ బాధ్యతలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఉద్యోగుల సంక్షేమం, ప్రయోజనాలను కాలరాస్తుందని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా సర్వీస్ ప్రొవైడర్లను మార్చి ఉద్యోగులకు రావల్సిన గ్రాట్యుటీ వంటి ప్రయోజనాలు దక్కకుండా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే 108 సర్వీస్ నిర్వహించాలనే డిమాండ్లతో ఈ నెల 11న సమ్మె నోటీసును అందించి అప్పటి నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుండి కలెక్టరేట్ వద్ద ఒక రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. సమస్య పరిష్కరించకపోతే ఈనెల 25 తరువాత సమ్మె బాట పట్టాల్సి వస్తుందన్నారు. దీక్షలో 108సిబ్బంది అధ్యక్షులు చందు, రవి, కిషోర్, గీతాదేవి, జిల్లా కమిటీ, గ్రీవెన్స్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షలు చేస్తున్న 108 సిబ్బంది

తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు

బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు

ప్రజాశక్తి - బాపట్ల

11ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగినట్లు మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు డిఎస్పి జి రామాంజనేయులు తెలిపారు. బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనపై కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పట్టణంలోని 11వ వార్డు రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బడుగు నాగేశ్వరరావు (60) అనే వ్యక్తి 11ఏళ్ల బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు విచారణ జరుగుతోందని అన్నారు. దర్యాప్తు అనంతరం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డిఎస్పి రామాంజనేయులు

కొంత మంది వ్యక్తులు భయాందోళనలు సృష్టించడానికి సంఘటనను సంచలనం చేయాలనే ఉద్దేశ్యంతో బాధ్యతారాహిత్యంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు నిర్లక్ష్యమే కాకుండా చట్ట విరుద్ధం అన్నారు. మహిళలు, మైనర్లకు సంబంధించిన అవాస్తవాలను, తప్పుదారి పట్టించే సమాచారాన్ని ఎవరైనా ప్రసారం చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

బొమ్మిడి రామకృష్ణకు ఘన సన్మానం

ప్రజాశక్తి - నిజాంపట్నం

అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన నివాసంలో స్వర్ణాంధ్ర బోటు ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం కలిసి దుశ్శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తనను నియమించిన సీఎం చంద్రబాబు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, టీడీపీ నేతలు అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కేక్ కట్ చేయించి అభినందనలు తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయుడు నరసింహామూర్తి, బొమ్మిడి సాయిబాబు, దండుప్రోలు చెన్నయ్య, కొక్కిలిగడ్డ విజయ్, నాయుడు బాలసుందరరావు, మోపిదేవి సాంబశివరావు, మోపిదేవి పసి, నాగిడి సురేష్, చెన్ను నాగార్జున, పీత వెంకటేశ్వరరావు, రాజేష్, వెంకటస్వామి, ఇమాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

బొమ్మిడి రామకృష్ణను సత్కరిస్తున్న మత్స్యకారులు

కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను అభినందిస్తున్న ఆనందబాబు

పట్టాభిరామ్‌కు అభినందన

ప్రజాశక్తి - వేమూరు

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రాం ప్రమాణ స్వీకారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పట్టాభిరాంకు దుస్సాలువతో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సత్కరించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ గత ఐదేళ్లలో గత ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు పట్టాభి వివరించారని అన్నారు. ఎన్నో దాడులు, తిట్లను తట్టుకొని ధైర్యంగా నిలబడి పోరాడిన పట్టాభికి చంద్రబాబు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎంపిక చేయటం హర్షనీయమని అన్నారు.

గడువు లోపు సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎన్‌ఎస్‌ఐ సర్వే, హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లపై ఎంపిడిఒ ఎన్ నాగలక్ష్మి సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఐ సర్వే, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ ఎం రవి శంకర్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - కొల్లూరు

ఇటీవల వరదలు కారణంగా నష్టపోయిన మండలంలోని కిష్కిందపాలెం, మద్యగూడెం గ్రామాల ప్రజలకు ఈఆర్ మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్ కుమార్ జన్మదినం సందర్భంగా దుస్తులు, నిత్యావసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తెనాలి డివిజన్లో అనేక మంది పేద ప్రజలకు చేయూత ఇచ్చినట్లు తెలిపారు. వరద ముంపుకు గురైన గ్రామాలకు సహాయ, సహకారాలు అందించామని అన్నారు. ఇంకా అనేక కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని అన్నారు. తెనాలి డివిజన్లోని గ్రామాల్లో మంచి నీటి పంపులు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఆర్ మినిస్ట్రీస్ బృందం పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చీరాల

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, సూపరిండెంట్ ఆదేశాల మేరకు చీరాల సిఐ పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ బి శ్రీహరి సిబ్బందితో దాడులు నిర్వహించారు. జాండ్రపేట, వేటపాలెం, పాత చీరాల, ఈపురుపాలెం, చీరాల టౌన్ ప్రదేశాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. విజిలిపేటలోని ఫ్లైఓవర్ వద్ద హరిప్రసాద్ నగర్‌కు చెందిన పుత్తూరు వెంకట చైతన్యకుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 12బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

సహకార సంఘం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని ఇసుకపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆవరణలో 71వ సహకార వారోత్సవాల సందర్భంగా సొసైటీ సంఘ పర్సన్ ఇన్చార్జ్ బి అశ్విని సహకార జెండాను సోమవారం ఆవిష్కరించారు. ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఈఓ శర్మ మాట్లాడుతూ సహకార సంస్థల్లో సాంకేతిక ఆవిష్కరణలు, సుపరిపాలన గురించి వివరించారు. నూతన వ్యాపారాభివృద్ధి ప్రణాళికలు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆటల పోటీలు

ప్రజాశక్తి - బాపట్ల

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాల ప్రయోజనాలు అంశంపై సోమవారం డిబేట్ పోటీలు నిర్వహించారు. పోటీలకు న్యాయ నిర్ణయతలగా ఎ మల్లికార్జున, వంశీ, ఎం నరసింహారావు వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అంగలకుదురు శివాజీ గణేష్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, క్యారం, చెస్, కోకో తదితర ఆటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథపాలకుడు విజయభాస్కరరెడ్డి తెలిపారు. న్యాయ నిర్ణేతగా ఎండి అల్తాఫ్ వ్యవహరించారు.

భట్టిప్రోలు : స్థానిక మాటూరు గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలను ఎంపిపి పాఠశాల హెచ్ఎం హవీలా ప్రశాంతి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని విజ్ఞానాన్ని సంపాదించాలని అన్నారు. గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకుని అవసరమైన పుస్తకాలు చదివి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుండి 53మంది విద్యార్థులు పాల్గొన్నారు. లైబ్రేరియన్ కలపాల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

అద్దంకి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రకాశం ఉన్నత పాఠశాల హెచ్ఎం డోలా పద్మావతి అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. భాష్యం స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వీర్రాజు పాల్గొన్నారు.

కొల్లూరు : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కె నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా వచ్చి పుస్తకాలు చదువుకోవాలని, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని అన్నారు. పోటీలకు వచ్చిన చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్‌కు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. పోటీలను గ్రంథాలయ అధికారి వై రాంబాబు, కె డేవిడ్, పి రాంబాబు, జి రవికుమార్ పర్యవేక్షించారు.

నిజాంపట్నం : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కబడ్డీ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు ఎన్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి పుస్తకం చదివిన ఎడల మనకు మంచి స్నేహితుడిని నియమించుకున్నట్లని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలి

కలెక్టరేట్ వద్ద పెన్షనర్ల నిరసన

నిరసన కార్యక్రమంలో పెన్షనర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దార్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద పెన్షన్ విద్రోహదినం పాటించారు. కార్యక్రమాన్ని సంఘ జిల్లా శాఖ అధ్యక్షులు జి.శేషయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాంబాబు మాట్లాడుతూ ఈపిఎఫ్ పెన్షన్ దారులకు ప్రతి నెల పెన్షన్‌గా రూ.వెయ్యి నుండి రూ.3 వేలు మాత్రమే పొందుతున్నారని, ఇది చాలా అమానుషమన్నారు. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యోగ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఎఆర్‌పిఎ నాయకులు టివిఆర్ సుబ్బారావు, బివి రావు, ఎస్.సంపత్ కుమారి, ఏ.రాఘవులు, టి నారాయణ మాట్లాడారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సంయుక్త కిసాన్‌మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు సింగరాజు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, ఆంజనేయులు, నరసింహారావు, డి.నారాయణ, జి.శ్రీరామమూర్తి, జి.నారాయణరావు పాల్గొన్నారు.

శవపేటికలతో కలెక్టరేట్ వద్ద నిరసన

- విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి
- దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

అధికారులతో మాట్లాడుతున్న నీలం నాగేంద్రరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కొప్పోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించకపోతే వచ్చే సోమవారం కలెక్టర్ చాంబర్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద విద్యార్థుల శవపేటికలతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల కుటుంబ సభ్యులు బైఠాయించి నిరసన తెలియజేశారు. ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు, తాలూకా సిఐ అజయ్ కుమార్, టుటౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు, పలువురు ఎస్‌ఐలు కొప్పోలు దళితులను సముదాయించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం మాట్లాడుతూ ఎక్స్‌గ్రేషియా ప్రకటన లేకుండా శవ పేటికలను కదిలించబోమని పోలీస్ అధికారులకి తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని పోలీస్ అధికారులు కలెక్టర్‌కి ఫోన్ చేయగా కొప్పోలు ఘటనపై నివేదిక, ప్రభుత్వం తరపున హామీ ఇవ్వాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.చిన ఓబులేసును పంపించారు. నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాసి సిఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎక్స్‌గ్రేషియా తెప్పించాలని డిఆర్‌ఒను కోరారు. ఎక్స్‌గ్రేషియా ప్రకటన రాకపోతే వచ్చే సోమవారం కలెక్టర్ చాంబర్ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. డిఆర్‌ఒ స్పందిస్తూ ఈ ఘటనపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, ఎక్స్‌గ్రేషియా విషయమై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు దళిత నేత నీలం నాగేంద్రరావుకు ఫోన్ చేశారు. ఆదివారం తన ఇంట్లో పూజా కార్యక్రమాలు ఉండటం, సోమవారం అనివార్య పరిస్థితుల్లో అసెంబ్లీకి వచ్చానన్నారు. ఎక్స్‌గ్రేషియా విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు గంట సుబ్బారావు, మాల న్యాయవేదిక కన్వీనర్ చేట్రోలు సుజన్‌రాజ్, మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి పాల్గొన్నారు.

అర్జీలకు ఖచ్చితమైన సమాధానాలివ్వాలి

- మీకోసం కార్యక్రమానికి 260 వినతులు
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)లో వచ్చిన వినతులకు నాణ్యమైన, కచ్చితమైన సమాధానాలు ఇవ్వాలని, రీఓపెన్ చేసే పరిస్థితి రాకుండా చూడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 260 వినతులు వచ్చాయి. ఈ నెల 19న జిల్లా వ్యాప్తంగా వరల్డ్ టాయిలెట్ డే కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా పారిశుధ్యం ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్, అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, ఎంవిఎస్ లోకేశ్వర రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఒప్పందాలు అమలు చేయాలి

కలెక్టరేట్ వద్ద ఆశావర్కర్ల ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆశావర్కర్స్ సమస్యలపై ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ సమస్యలపై సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. కార్యక్రమానికి ఎం బాలమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి.కల్పన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం ఒప్పందం చేసుకొని 9 నెలలు గడుస్తున్నా నేటికి అమలు చేయలేదన్నారు. ఆన్ లైన్ వర్క్‌తో పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. ఆశాలకు సంబంధంలేని డ్యూటీలు చేయిస్తున్న వైద్యాధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వేతనాలతో కూడిన సెలవులు, మెటర్నిటీ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.రమేష్ మాట్లాడుతూ రెగ్యులర్ పే స్కేల్ వర్తించని కార్మికులకు ప్రతి 2 సంవత్సరాలకు వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వాలు 5 సంవత్సరాలు దాటిన వీటి పెంపుపై దృష్టి పెట్టటం లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయకపోగా సంక్షేమ పథకాలకూ ఆశా కుటుంబాలను మినహాయించటం దారుణమన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయడంతోపాటు కనీస పెన్షన్ 9000 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.ఆశావర్కర్స్ సమస్యలు పరిష్కరించకుంటే ఎలాంటి పోరాటానికైనా సిద్ధం కావాలన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, జి.శ్రీనివాసులు, టి.మహేష్, బి.సుబ్బారావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు యం.పరిశుద్ధం, అరుణ, అన్నపూర్ణ, పుల్లమ్మ, సుశీల,పద్మ, వెంకాయమ్మ, జిల్లావ్యాప్తంగా ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ ఏడుకొండలరావు

వైద్య విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల ఒంగోలులోని జిఎంసిలో జరిగిన అనస్థీషియా జోనల్ సిఎంఇలో కేస్ సిరీస్ ప్రజెంటేషన్ మరియు క్విజ్ పోటీలలో కళాశాల అనస్థీషియా పిజి విద్యార్థినులు డాక్టర్ శ్రావ్య, డాక్టర్ స్మృతి మరియు డాక్టర్ వినోద్ రెండో బహుమతిని సాధించారని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ఏడుకొండలరావు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అనస్థీషియా హెడ్ డాక్టర్ రాజాసుందరం పాల్గొన్నారు.

వికలాంగులు, ఎస్టీల

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వికలాంగులు, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రతి నెలా మూడు, నాలుగో శుక్రవారాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా కలెక్టర్‌కు తమ సమస్యలు విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. వికలాంగులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడకుండా వారి కొరకు ప్రత్యేకంగా గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తామన్నారు. ప్రతి నెల మూడో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్లో గ్రీవెన్స్ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి నెల నాల్గవ శుక్రవారం కేవలం ఎస్టీల కొరకు మాత్రమే గ్రీవెన్స్ నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రజాసమస్యలను సాధ్యమైనంత వరకు అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చీరాల మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తోపుడుబండ్లపై వ్యాపారం నిర్వహించుకుంటున్న నక్కల జాతి 18 కుటుంబాల వారు కలెక్టర్ కలిసి వినతి పత్రం సమర్పించారు. వారి జీవనోపాధికి ఆటంకం కలిగించకుండా, రాత్రి సమయాలలో నిద్రించడానికి ఆశ్రయం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరగాలి..

కలెక్టర్ వెంకటమురళి

బోరింగ్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణులకు ఎక్కువగా కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటమురళి వైద్యాధికారులను ఆదేశించారు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో విదేశాల నుంచి దిగుమతి అయిన విలువైన బ్లాంకెట్స్, పౌష్టికాహార కిట్లను 25 మంది గర్భిణులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్థానిక కలెక్టరేట్లో సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు జరిగితే రూ.6 వేలు గర్భిణికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. కాన్పు తర్వాత తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో వారిని సురక్షితంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నారాయణ భట్టు బాపట్ల జిల్లాలో అందిస్తున్న సేవలు మరువలేనివని ప్రశంసించారు. గ్రీవెన్స్‌సెల్ కు వచ్చే అర్జీదారులకు ప్రతి సోమవారం ఉచితంగా భోజనం పెట్టడం అభినందనీయమన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మానవత్వం పరిమళించేలా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి నారాయణ భట్టు, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వైద్య అధికారులు, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో రెడ్‌క్రాస్

సామాజిక సేవలో రెడ్ క్రాస్ సంస్థ ప్రథమ శ్రేణిలో ఉంటుందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. దేవకి వెంకట సుబ్రహ్మణ్యం, ఉషారాణి సహకారంతో రెడ్‌క్రాస్ సంస్థ కలెక్టరేట్ ఎదుట ఏర్పాటుచేసిన మంచినీటి బోరింగ్‌ను కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ జిల్లా కార్యదర్శి బివిఎస్ నారాయణ భట్టు, కమిటీ సభ్యులు డి రామసుబ్బారావు, దేవి రమణబాబు, జె సత్యనారాయణ రాజు, బి శ్రీరామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.